www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం, 3 నవంబర్ 2023 పేజీలు : 10

## పాలేరు అభివృద్ధి శూన్యం..

- ఎక్కడ వేసిన గొంగళి అన్నట్టుగానే ఉంది..
- దళిత బంధు... బీసీ లోన్ పేర్లతో ప్రజలను మభ్య పెట్టారు..
- తొమ్మిదేళ్లలో చేయలేని అభివృద్ధి రాబోయే ఐదేళ్లలో చేస్తారట..
- రాబోయేది మీరు కోరుకునే ఇందిరమ్మ రాజ్యమే..
- ఖమ్మం రూరల్ మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వివరాలు 2లో

### ధర్మపురి నియోజక వర్గం మొత్తం

# దళిత బంధు అమలు చేస్తాం

- సీఎం కేసీఆర్
- ధర్మపురిప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కీలక ప్రకటన



రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ధర్మపురి ప్రజా ఆశీర్వాద సభ వేదిక పై నుంచి కీలక ప్రకటన చేశారు. హుజూరాబాద్ మాదిరిగా ధర్మపురి మొత్తం ఎస్సి లబ్దిదారులకు దళిత బందు ఇస్తాంకొప్పుల ఈశ్వర్ సౌమ్యుడు, నిత్యం ప్రజలతో కలిసి ఉంటారని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ధర్మపురి నియోజకవర్గం మొత్తం ఎస్సి లకు దళిత బందు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గం లో అమలు చేసిన విధంగా ప్రతి ఎస్సి కుటుంబానికి దళిత బందు అమలు చేస్తామన్నారు. ధర్మపురిలో ప్రజా ఆశీర్వాద సభ కు నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు లక్ష మంది తరలి వచ్చారు.ఈ నియోజక వర్గం నుంచి ఇప్పటి వరకు ప్రతినిధ్యం వహిస్తూఎప్పుడు ప్రజల బాగోగులు చూసుకుంటున్న కొప్పుల ఈశ్వర్ నుమరోసారి భారీ మెజారిటీ తో గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. కొప్పుల ఈశ్వర్ సౌమ్యంగా ఉంటూ.నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపిస్తుంటారని చెప్పారు. నిత్యం ప్రజలతో కలిసి ఉండే నాయకులు చాలా అరుదుగా ఉంటారనివారిలో కొప్పుల ఈశ్వర్ ఉన్నారని చెప్పారు. ఇలాంటి నాయకుడిని కాపాడుకోవాలని సూచించారుధర్మపురిలో గోదావరి ఉన్నది కూడా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మరిచిపోయారని ముఖ్యమంత్రి కేసీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను చాలా ఘనంగా నిర్వహించుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు.

• వెల్గటూర్/ధర్మపురి/జగిత్యాల/అక్షరం న్యూస్



2లో..



### నామినేషన్లకు అన్ని ఏర్పాట్లను

# పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించవలసిన నియమ, నిబంధనలు, హెల్ప్ డెస్క్ ,ఆన్లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు, మిగతా2 లో..

## ఎన్నికల నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి



**రాజన్న సిరిసిల్ల/(అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ఎన్నికల పరిశీలకులకు సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని పంచాయితీ రాజ్ అతిథి గృహాన్ని గురువారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన వ్యయ పరిశీలకులు, సాధారణ పరిశీలకులు జిల్లాకు రాబోతున్నారని, వారికి మిగతా2 లో..

# తెలంగాణకు సిఎం కేసీఆరే శ్రీరామరక్ష

- రామగుండంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** దేశానికే ఆదర్శంగా సిఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని బీ.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ది చేకూరేలా ఉందని రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గారు అన్నారు.గురువారం 25 వ డివిజన్ చంద్రబాబు కాలనీ వినాయక మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ నుండి బండ రాజయ్య, పాతపెల్లి మల్లయ్య,సంతోష్, లాలయ్య,గుగ్రం సౌందర్య,ముక్కెర భారతి,నీలం మధునమ్మ, మణేమ్మ, కిషన్, రాజేశ్వరి,ఆరెల్లి తిరుమల, బొడ్డు శారదా, భీముని నిర్మల,సార్ల స్వరూప,సందిప్, రాము,శేఖర్, తిరుపతి,బర్ల లక్ష్మి,తాటి తిరుమల తో పాటు 200 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు నీలం బిక్షపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరుకంటి సమక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మిగతా2 లో..



# పాలేరు అభివృద్ధి శూన్యం..

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): ఖమ్మం రూరల్ :** ప్రజలకు మాయ మాటలు చెప్పడంలో కందాల దొంగ అని.... కేసీఆర్ దింగన్నర అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి, రెడ్డి పల్లి, పల్లేగూడెం, ఎం.వి పాలెం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ కోసం పోరాడనని చెప్పుకొని... ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా



మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని విమర్శించారు. పాలేరు అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా చేయలేని అభివృద్ధి రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే చేస్తా అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు అన్ని వర్గాల వారికి ఇందిరమ్మ రాజ్యంలో న్యాయం జరుగుతుందన్నారు. మూడో సారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారు. కలలు కలలుగా మిగిలిపోవడం ఖాయం అన్నారు.
దళిత బంధు, బీసీ లోన్ల పేర్లతో ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు సిఎం కేసీఆరే శ్రీరామరక్ష







గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మన బతుకులు బీఆర్ఎస్ పార్టీతోనే మారుతాయని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని బీ.ఆర్.ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు తెలిపి ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆడప శ్రీనివాస్, తాటి మధు, పున్నం శశి క్షుమర్, ఉప్పలయ్య, వెంకన్న, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి నియోజక వర్గం మొత్తం దళిత బంధు అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రజల కొంగు బంగారమైనటువంటి శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి వారి కొలువైనటువంటి ప్రవిత్ర క్షేత్రమైన ధర్మపురి భూమికి నేను శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాను. ఇక్కడ శేషప్ప కవి భూషణ వికాస! శ్రీధర్మ పుర నివాస! దుష్ట సంహార! నరసింహ! దురితదూర! అని చెప్పి రాసినటువంటి పద్యాలు మనమంతా చిన్నప్పట్నుంచి చదువుకున్న వాళ్లమే. ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్‌కు, బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉండే తేడా, నేను ఉద్యమం జరిగే సందర్భంలో ఈ క్షేత్రానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని, గోదావరి పుష్కరాల గురించి డిమాండ్ చేసే దాకా ఇక్కడున్న ఏ నాయకుడికి కూడా సోయి లేకుండే. ధర్మపురిలో గోదావరి ఉన్నది కూడా మరిచిపోయారు. గోదావరి పుష్కరాలు అంటే రాజమండ్రి, కృష్ణా పుష్కరాలు అంటే చక్కగా విజయవాడఅక్కడకు పోవాలి. గుండు కొట్టించుకోవాలి. జేబులు ఖాళీ చేయాలి.

మనం రావాలి. తర్వాత నేను డిమాండ్ చేసి ప్రతిజ్ఞ చేశాను. ఇక్కడే జరగాలని పట్టుబడితే ఆ ఏడాదే గొప్పగా జరిగాయి. తెలంగాణ వచ్చిన తర్వాత చాలా ఘనంగా గోదావరి పుష్కరాలు నిర్వహించుకున్నాం. అలాంటి నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రజల బాగు కోసం, ప్రజల హక్కు ల కోసం పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ అని కేసీఆర్ స్పష్టం చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సీ ఎం కేసీఆర్ కన్న తల్లిదండ్రుల కన్న మంచిగా చూసుంటూనియోజకవర్గం అభివృద్ధి కి ఏదీ కావాలన్నా అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఇందుకు నాతో పాటు నియోజకవర్గ ప్రజలు సైతం సంతోషంతో ఉన్నారని చెప్పారు. ఈ సభలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తేమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ జిల్లాకు, నియోజకవర్గం కు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నామినేషన్లకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి...

(మొదటి పేజీ తరువాయి)

తదితర అంశాల ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారి అవగాహనను పరిశీలించారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు, ప్రతిపాదకుల కోసం చేపట్టిన సౌకర్యాలు, త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్ల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.
నామినేషన్ల స్వీకరణ, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని, అభ్యర్థులు నామినేషన్ల సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రిటర్నింగ్ అధికారుల గదులతో పాటు, హెల్ప్ డెస్క్, వేచియుండు గది, సహాయ వ్యయ పరిశీలకుల గది, రికార్డులను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, తహశీల్దార్లు రామకృష్ణ, సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# గంజాయిని కాల్చి బూడిద చేసిన పోలీసులు

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-02(అక్షరం న్యూస్):** డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్లలోని రగుడు వద్ద గల డంప్ యాడ్ లో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన 41 కేసులలో స్వాధీనపరచుకున్న 32 కిలోల 754 గ్రాముల గంజాయిని జిల్లా పోలీసులు కాల్చి బూడిద చేశారు. నిషేధిత గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో తగులబెట్టే ప్రక్రియలో డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సభ్యులు అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**గంజాయి రవాణా ను సమర్ధవంతంగా నిరోధిస్తున్నాం..**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న అతి పెద్ద సమస్య గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి, తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా విడతల వారీగా చట్ట ప్రకారం తగలబెడతామన్నారు. గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట అదనపు చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్ రెడ్డి, ఆర్ ఐ యాదగిరి, టౌన్ సిఐ ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ

- కాంగ్రెస్ పార్టీ లో చేరిన తెలంగాణ ఉద్యమకారులు




**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 2 అక్షరం న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండెటి ఐలయ్య యాదవ్ తో పాటు అతని అనుచర వర్గం సభ్యులందరిరు పెద్దపల్లి విజయరమణా రావు ఆధ్వర్యంలో ఏఐసిసి పరిశీలకులు తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు సుదీప్ చాకొటే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్బంగా విజయరమణా రావు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఐలయ్య మరియు అతని అనుచరుల%శీ%దరు స్వరాష్టం కోసం పోరాటం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో తెలంగాణ వాదన్ని ఐలయ్య మరియు తోటి సభ్యుల%శీ%దరు వినిపించారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఉద్యమకారులకు స్వాగతం తెలుపుతూ. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన వారికీ ఎలాంటి పదవులు, గౌరవం ఇవ్వకుండా ఉద్యమకారులను చిన్న చూపు చుసిన ఈ కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వన్ని ఉద్యమకారులు అందరూ కలిసి గద్దెదించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే ఉద్యమకారులకు మేలు జరుగుతుంది. మంచి గుర్తింపు ఉంటుంది అని అన్నారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు సకాలంలో అందజేయాలని సూచించారు. అన్ని సూట్ లలో టివి, కంప్యూటర్ సిస్టమ్, గీజర్, ఫ్రిజ్, సరిపడా ఫర్నిచర్ ఉండేలా ఏర్పాట్లు చేశామని, ఇన్వర్టర్ సదుపాయం కల్పించామని తెలిపారు. వసతి గృహంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, రిటర్నింగ్ అధికారులు ఎన్.ఆనంద్ కుమార్, మధుసూధన్, నోడల్ అధికారులు సైదులు, కె.నర్సింహులు, ఎం.దశరథం, రవికుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

-సీఐ శ్రీధర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 2 (అక్షరం న్యూస్): ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట వీర్నపల్లి మండల ప్రజలకు పోలీసువారి హెచ్చరిక శాసనసభ ఎన్ని కల సందర్భంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన వివాదాస్పదమైన పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ప్రశాం తంగా ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఫేస్ బుక్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా ప్లాట్ఫాములలో ఏ రకమైన అభ్యంతరకరమైన పోస్టులు పెట్టినా తక్షణమే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు.

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని ...

-సీఐ శ్రీధర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/ నవంబర్ 2 (అక్షరం న్యూస్): వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు రంగంపేట కంచర్ల వన్ పల్లి గర్జనపల్లి గ్రామాల్లో ఎస్సై నవత ఆధ్వర్యంలో పోలీసు బలగాలు కవాతు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కల్పించడానికి కవాతు నిర్వహించినట్లు తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కవాతులో పోలీస్ సిబ్బంది బిఎస్ఎఫ్ సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక...



రాజన్న సిరిసిల్ల జిల్లా/వీర్నపల్లి మండల /నవంబర్ 2(అక్షరం న్యూస్):కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘంలో గురువారం యూత్ సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా దేశరాజు నరేందర్, ఉపాధ్యక్షుడిగా దేశరాజు లక్ష్మీనారాయణ ఏకగ్రీవమయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వంగల సంతోష్, కార్యదర్శిగా వడకాపురం సతీష్, కోశాధికారిగా దర్శనాల శశిధర్, ప్రచార కర్తగా తిప్పర్తి కళ్యాణ్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా ఎగ్గిలం సాయికిరణ్, దేశరాజు సాయి కుమార్, అనిల్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి యువజన సంఘం సభ్యులు సన్మానం చేశారు. పంచవృత్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రాజు, దేవేందర్ కర్ణాకర్, మణికంఠ, మారుతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పట్టణం తొమ్మిదవ వార్డు పెద్దూరులో ఎన్నికల ప్రచారం





రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 2 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం 9వ వార్డు పెద్దూరులో స్థానిక కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దూరులో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను మేనిఫెస్టో కరపత్రాల ద్వారా ప్రజలకు అందజేస్తూ వివరించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కేటీఆర్ ను గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రి కేటీఆర్ లక్ష మెజారిటీతో గెలవాలని పెద్దూరు రేణుక దేవి ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ తో పాటు మాజీ ఎంపీపీ శ్రీలత శ్రీనాథ్ రావు, తొమ్మిదవ వార్డు అధ్యక్షులు షేక్ అలీ, సింగల్ విండో ఉపాధ్యక్షులు బెజ్జార్పు నారాయణ గౌడ్, పిడుగురాళ్ల బాలరాజు గౌడ్, సల్లూరి తిరుపతి గౌడ్, పెరుమాల రాములు, రాజు గౌడ్, సయ్యద్ సలీం, కొంపెల్లి అశోక్, గద్దె రాజు, నాయక్ షేక్, బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

# బిజెపి పార్టీకి ఎన్నికలప్పుడే బీసీలు గుర్తుకొస్తారా..?

-ప్రధానమంత్రి బీసీ అయినా కూడా బీసీలకు చేసిందేమీ లేదు

-బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్





రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 2 (అక్షరం న్యూస్): బిజెపి పార్టీకి ఎన్నికలప్పుడే బీసీలు గుర్తుకొస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసి ఐ ఉండి కూడా బీసీలకు ఏమి చేయలేదని బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవనములో బిఆర్ఎస్ వి విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఎక్కడలేని విధంగా బీసీ బందు అమలు చేస్తున్న ప్రభుత్వమంటే మా కేసీఆర్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. బిజెపి పార్టీ బిసి కి చెందిన బండి సంజయ్ ని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించి తొలగించడం బీసీల మీద ఎంత ప్రేమ ఉన్నదో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీసీలు అన్ని విధాల న్యాయం జరగాలంటే బిఆర్ఎస్ కు మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తో పాటు సబ్బం హరీష్, జిల్లా నాయకులు మట్టి శ్రీనివాస్, బుర్ర తిరుపతి, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న గౌడ కుల బంధువుల ఆత్మీయ సమ్మేళనం

- కుల బాంధవులందరూ కుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళనం కు రావాలి.
- గౌడ కుల సంఘం పెద్దల పిలుపు.





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 2/అక్షరం న్యూస్: రామగుండం నియోజకవర్గ గౌడ కుల సంఘ ఆత్మీయ సమ్మేళనానికి గౌడ కుటుంబ సభ్యులందరూ తరలి రావాలని కోట రవి గౌడ్ వంగ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికల్లో గౌడ కులస్తులకు కుల సంఘ భవనాలు కమ్యూనిటీ హాలు పెన్షన్స్ ఎల్లమ్మ గుడి నిర్మాణాలు రాజకీయంగా ఏ పర్సంటేజ్ లో ఉండేది అందరం కలిసి ఒక తాటిపై రావాలని ఈ గౌడ్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల ఐదున గోదావరిఖని దుర్గా నగర్ లోని బృందావన్ గార్డెన్ లో గౌడ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి గౌడ కుల బాంధవులు కుటుంబ సమేతంగా తరలి రావాలని వారు కోరారు. రామగుండం నియోజకవర్గం గౌడ కుల బాంధవులు ఆత్మీయ సమ్మేళనానికి ఐక్యతకు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో వంగ శ్రీనివాస్ గౌడ్ కోట రవి గౌడ్ మంద రమేష్ గౌడ్ గంగ శ్రీనివాస్ గౌడ్ ముంజమల్ల గౌడ్,తోడేటి శంకర్ గౌడ్ మద్ది వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా కవరేజికి వెళ్తున్న రిపోర్టర్‌కి రోడ్డు ప్రమాదం

-గాయాలు

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:

ధర్మపురిలో జరుగుతున్న సీఎం ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రోగ్రాం కవరేజ్ కి వెళ్తున్నక్రోటిలింగాల గ్రామానికి చెందిన రిపోర్టర్ సాగర్ వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి శివారులోని కొత్తపల్లె వద్ద రోడ్డు ప్రమాదం జరుగగా రిపోర్టర్ సాగర్ కి గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం సహచర పాత్రికేయులు జగిత్యాల హాస్పిటల్ తరలించారు. ప్రస్తుతం సాగర్ ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఖాళీ అవుతున్న కారు.. జోరందుకుంటున్న కాంగ్రెస్‌లో చేరికలు..





- బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ.
- ఖాళీ అవుతున్న కారు, జోరు అందుకుంటున్న హస్తం.
- కాంగ్రెస్ పార్టీలో చేరిన వేములవాడ సహకార సంఘం డైరెక్టర్ తోట రాజు.
- వేములవాడలో ఏఐసీసీ సభ్యులు మంజునాథ్,వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 02 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం తిప్పపూర్ గ్రామానికి చెందిన 15మంది అభిలాశ్,అభిషేక్,వంశీ, సంజ య్, దినేష్,వంశీ కృష్ణ,తరుణ్,శేఖర్, నరసింహులు, రాజు,నాగరాజు,సోను,సంపత్ ,సురేష్, అరుణ్ లు చేరారు.. వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..వారు మాట్లాడుతూ నియోజకవర్గ యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పాటు పడాలని,కాంగ్రెస్ పార్టీతోనే యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని,మార్పు యువతతోనే మన వేములవాడ నియజకవర్గం నుండే మొదలు కావాలని యువతకు పిలుపునిచ్చారు.. నియోజకవర్గ సమస్యలు తెలిసిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని ఒక్క సారి అవకాశం ఇవ్వాలని కోరారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అందరికి సంక్షేమం






- గడపగడపకు ప్రచారంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి..
- డప్పులు టపాసులుతో ఘన స్వాగతం పలికిన ప్రజానీకం..
- రామాలయంలో పూజల అనంతరం కార్యక్రమం ప్రారంభం.

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** ఆరు గ్యారెంటీలతో అందరికీ సంక్షేమం అందుతుందనే నమ్మకం ప్రతి ఒక్కరులో కనిపిస్తుందని పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోని గురవాయిగూడెంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, శ్రీనివాస్ రెడ్డి అభిమానులు ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. తొలుత గ్రామంలోని రామాలయం వద్ద పూజ నిర్వహించి ప్రసాద్ రెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆర్ గ్యారెంటీ కార్డుల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రసాద్ రెడ్డికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా పలువురు తమ ఇంటి వద్దకు వచ్చిన ప్రసాద్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పించుకొని ఆ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మండల అధ్యక్షులు నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీరియా నాయక్, మాజీ ఎంపీపీ ఎడవెల్లి ముత్తయ్య, ఎంపీటీసీ బానోతు సునీత, మాజీ టీఆరెస్ అధ్యక్షులు వల్లంపల్లి సుధాకర్ రెడ్డి, సొరబుడ్ల కృష్ణారెడ్డి తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## భారత్ ప్రెస్‌ఫోటో అవార్డు అందుకొన్న జియన్ రావు



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్): వరల్డ్ ఫోటో జర్నలిజం డే సందర్భముగా ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ మరియు ఫోటోగ్రఫీ అకాడమీ అఫ్ ఇండియా నిర్వహించిన ఫోటోగ్రఫీ కాంపిటేషన్ లో ది హిందూ ఫోటోజర్నలిస్టు జి యన్ రావుకు భారత్ ప్రెస్ ఫోటో అవార్డు లభించింది. ఈ సందర్భముగా విజయవాడలో జాతీయస్థాయి, భారత్ ఫోటో జర్నలిజం అవార్డు ఆంధ్ర ప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థాన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ డాక్టర్ మన్మధరావు మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ ఆర్టిస్టు రామారావు, మాజీ పార్లమెంట్ మెంబెర్ గోకరాజు గంగరాజు చేతుల మీదుగా అందుకోన్నారు. ఈ కార్యక్రమాల్లో ఐఐపీసీ డిజిటల్ అండ్ ఫోటో జర్నలిజం డివిజెన్స్ ఛైర్మెన్ టి. శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజుతండా నుంచి 30బీఆర్ ఎస్ కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక..

- పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** కూసుమంచి: మల్లాయిగూడెం గ్రామపంచాయతీ రాజు తండాకు చెందిన 30 బీఆర్ఎస్ కుటుంబాల వారు భూక్య ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గురువారం వీరికి పార్టీ కండువాలు కప్పి ప్రసాద్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మీ శీనన్న కార్యకర్తలకు అండగా ఉంటారని అభయం ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి క్షేత్రస్థాయిలో వివరించి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్లో చేరిన వారిలో భూక్య హుస్సేన్, భూక్య కృష్ణ, బాలు, తేజావత్ సంతోష్, ధరావత్ హరియా, నాగరాజు, వ డిత్య హుస్సేన్, ఉపేందర్, విక్రమ్, వాంకుడోత్ జీవన్, భూక్యాలాలు, నితిన్, హే మూల, సురేందర్ సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి గోపి, బాధవత్ నరేష్, పల్లెబోయిన శ్రీనివాస్, మహేష్, లింగా నాయక్, భూక్యా మల్లయ్య, రవి, నాగేశ్వరరావు, మల్సూర్, రామారావు, భూక్య శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 2/అక్ష రం న్యూస్:** ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని గండి మాసానిపేట అడవి లింగాల ఎల్లా రెడ్డి లింగారెడ్డిపేట లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డిసిఓ సూపరిండెంట్లు ప్రశాంత్ రెడ్డి భూమ య్యలు కలిసి పరిశీలించారు ధాన్యం కొను గోలు కేంద్రంలోని సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగావా రు మాట్లాడుతూ రైతులు ఆరబెట్టిన నా ణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురా వాలని సూచించారు ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు లు దళారుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు ధాన్యం కొనుగోలు విషయంలో కానీ ధా న్యం తరలింపులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా సంబంధిత అధి కారులు దృష్టికి తీసుకువెళ్లాలని రైతులకు సూచించారు తూకం చేసిన ధాన్యం బస్తా లను వెంటనే రైస్ మిల్లులకు తరలించే వి ధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి వసతి తదితర సౌకర్యాలపై దృష్టి పెట్టాలని సెంటర్ల నిర్వాహకులకు సూచించారు గండి మాసానిపేట సెంటర్లో ఇప్పటివరకు 3040 బస్తాలు1216 క్వింటాళ్లధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసినట్లు సెంటర్ నిర్వా హకుడు ప్రభాకర్ దాస్ తెలుపగా రికార్డుల ను తెప్పించి క్షుణ్ణంగా పరిశీలించి తమ సం తృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షణాధికారి రాధిక సీఈఓ విశ్వనాథం సొసైటీ సిబ్బంది రై తులు పా ల్గొన్నారు.



## కార్తీకమాసం శబరిమల యాత్రకు ఆర్టీసీ బస్సులు...

**- ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ దేవదానం**



**ఖమ్మం వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్):** కార్తీకమాసం లో శబరిమలకు వెళ్లే భక్తులకు టిఎస్. ఆర్ టిసి అద్దె ప్రాతిపదికన బస్సుల ను సమకూర్చుతుంది. ఇటీవల కాలంలో టి ఎస్ ఆర్టీసీ 700లకు పైగా కొత్త హైటెక్ బస్సులను సమకూర్చుకుంది. సుశిక్షితులైన డ్రైవర్ లతో భద్రమైన ప్రయాణానికి అవకాశం కల్పిస్తుంది. శబరిమలకు బస్సు అద్దెకు బుక్ చేసుకున్న వారికి బస్సులో 5మందికి ఉచిత ప్రయాణం కల్పిస్తుంది. ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంటమనుషులకు, సీట్ సౌకర్యం లేకుండా ఒక అటెండెంట్ కు ఉచిత ప్రయాణం అవకాశం కల్పిస్తుంది. బస్సు బుక్ చేసిన ఒక గురు స్వామి కి ఉచిత ప్రయాణం తో పాటు ఒకటి కంటే ఎక్కువ బస్సులను బుక్ చేస్తే ఆ అదనపు బస్సులపై ప్రయాణ రోజులకు, రోజుకు 300రూపాయల పారితోషకం సైతం ఇవ్వడం జరుగుతుందని, కావున భక్తులు టిఎస్ ఆర్ టిసి వారు అందించే ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిఎస్ ఆర్ టిసి మధిర డిపో మేనేజర్ శ్రీ ఎస్. దేవదానం తెలియజేసారు.వివరాలకు మధిర డిపో బుకింగ్ క్లర్క్ టిసిఎన్. రెడ్డి -7382858498, డిపో మేనేజర్ -9959225961 లను సంప్రదించాలని తెలియజేసారు.

## గురుకుల (బాలుర) పాఠశాలలో విద్యార్థి గల్లంతు..

**- బాలుడి తల్లితండ్రుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.**
**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పట్టణ పోలీసులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 02 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లోని రాజీవ్ నగర్ కు చెందిన 14 సంవత్సరాల ఏనుగుల వికాస్, తండ్రి శ్రీహరి 14 సం. ఏనుగుల వికాస్ అను అతను వేములవాడ లోని గురుకుల పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వెళ్లి తిరిగి 29.10.2023 రోజున 10.30 గం. తన తండ్రి స్కూల్ లో దింపి వెళ్ళగా కొంత సమయానికి పాఠశాలలో లేడు అని టీచర్లు తెలపగా అబ్బాయి తండ్రి శ్రీహరి ఇచ్చిన దరఖాస్తులో వేములవాడ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి

**- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ**



**రాజన్న సిరిసిల్ల/తంగళ్ళపల్లి/నవంబర్- 2 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన కొనసాగిస్తుందని, చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేక నిరుద్యోగిగా మారి ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. సిరిసిల్లలో ఇసుక మాఫియా, భూమాఫియా కొనసాగుతుందని రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడేపు రవీందర్, రెడ్డబోయిన గోపి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి ,మండల నాయకులు సందవెని రాజు యాదవ్ ,గజబింకర్ సంతోష్, అమరగొండ రాజు,కొల ఆంజనేయులు, సన్ని, పరశురాములు పాల్గొన్నారు.

# కౌశిక్ వెంట కదిలిన పల్లెలు

**-యువ నేతకు 'జన'నీ రాజనాలు**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/ నవంబర్02 (అక్షరం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో నవంబరు ఒకటి నుంచి మొదలుపెట్టిన ప్రచారంలో హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి వెంట నియోజక వర్గంలోని గ్రామాలన్నీ కదిలి వస్తున్నాయి. బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో ప్రచారా నికి వెళ్లిన కౌశిక్ రెడ్డికి గ్రామ గ్రామాన జననీరాజనాలు ఫలికారు. అదేవిధంగా గురువారం వీణవంక మండలం లోని బేతికల్, కనపర్తి, నర్సింగాపూర్ వల్బాపూర్ల తో పాటు జమ్మికుంట మండలంలో కూడా ప్రజలు తండోప తండాలుగా కదిలివస్తున్నారు. నాలుగు గ్రామాల్లో కూడా ఎక్కడికి వెళ్లినా కౌశికన్నా జిందాబాద్ అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఈసారి మా ఓటు మీకే అంటూ వాగ్దానాలు కూడా చేస్తున్నారు. పెద్ద ఎత్తున యువకులు గ్రామస్తులు పూలతో స్వాగతం పలుకు తున్నారు. నియోజకవర్గంలో ఏ ఊరికి వెళ్లిన ఏ వార్డుకు వెళ్లిన 'జన'నీరాజనాల పలుకుతున్నారు.

# ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్




**కరీంనగర్ జిల్లా బ్యూరో,02 నవంబర్ (అక్షరం న్యూస్):** కరీంనగర్ జిల్లా లోని మానకొండూరు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో గల ఎల్.ఎం.డి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక ,సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసు కున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి ప్రజలను భయభ్రాంతు లకు గురి చేసి ఓటర్లను ప్రభావితం చేసే వ్యక్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయడంతో పాటు వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. అనంతరం రేణిగుంట టోల్ ప్లాజా వద్ద గల స్టాటిక్ సర్వేలెన్సు టీం ఆధ్వర్యంలో గల చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు, అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్ప వన్నారు, ఎట్టి పరిస్థితుల్లో ఏ వాహనాన్ని విడిచి పెట్ట కుండా ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు .అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసిపి తాండ్ర కరుణాకర్ రావు, తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్, ఇంద్రసేనా రెడ్డి, ఎల్ఎండిఎస్ఐ ప్రమోద్ రెడ్డి, మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లాలో విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు







**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, ఐ.పి.యస్**

**కరీంనగర్ జిల్లా బ్యూరో,02 నవంబర్ (అక్షరం న్యూస్):** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలదృష్ట్యా, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున, అక్రమంగా డబ్బు, మద్యం, ప్రజల ను ప్రలోభ పెట్టు ఇతర వస్తువుల అక్రమ తరలింపుకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు చేపడుతున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. వారి ఆదేశాల మేరకు జిల్లాలోని పలుచోట్ల కేంద్ర సాయుధ బలగాలు మరియు జిల్లా హెడక్వార్టర్స్ పోలీసులు ఉమ్మడి బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు, మెరుపు దాడులు జరుపుతున్నామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ దాడులు కొనసాగుతా యన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు..

# జంట నగరాలకు దీటుగా ఖమ్మం అభివృద్ధి..





**- అభివృద్ధి కొనసాగింపుకై నన్ను గెలిపించండి..**

**- ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి పువ్వాడ..**

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరం 45వ డివిజన్ నందు ఖమ్మం కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన యువ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని జంట నగరాల దీటుగా అభివృద్ధి చేశానని అభివృద్ధి కొనసాగింపుకై తనను గెలిపించాలని కోరారు. ఖమ్మంలో అరాచక శక్తులను అణగదొక్కి అభివృద్ధి పదం వైపు నడిపించాలని, నగరంలో నేటి వరకు ఎలాంటి వసూళ్లు, చందాలకు పాల్పడకుండా బెదిరింపులు లేకుండా ఖమ్మం శాంతి భద్రతలకు నిలయంగా మార్చామని అన్నారు. గత 40 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి నేను నాలుగు సంవత్సరాల కాలంలో చేసి చూపించానని, నగర్ ప్రజలు భయపడాల్సిన పని లేకుండా చేశామన్నారు. రాజకీయ వలస పక్షులు వస్తుంటాయి.. పోతుంటాయి అటువంటి వారిని ఏమరపాటున నమ్మితే జరుగుతున్న అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉందని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు...అభివృద్ధి పైవు ఉండి గెలిపించాలని, అందుకు బీఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పారుపల్లి రమేష్, హరిగోపాల్, రమణ, కృష్ణరెడ్డి, చరణ్, నవీన్, నంద, మౌలాలి, సాహు, నర్సింహారావు, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస రావు, బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, మెడికల్ రిప్రజెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మీ ఆడబిడ్డగా దండం పెట్టి, కొంగు పట్టి అర్ధిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వండి

**-ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సతీమణి షాలిని**



**కరీంనగర్ జిల్లా బ్యూరో,హుజురాబాద్/ నవంబర్02 (అక్షరం న్యూస్):** దండం పెట్టి, కొంగు పట్టి అర్ధిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వాలంటూ హుజురాబాద్ నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మొదలు ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసిన గొప్ప ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మని అన్నారు. కౌశిక్ రెడ్డి గత 15 సంవత్స రాలుగా మా ఇంట్లో కంటే ఎక్కువ మీతోనే ఉన్నారని అన్నారని, హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాపత్రయ పడుతున్నాడని దయచేసి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరారు. దీంతో అక్కడి ప్రజలంతా ఆమెకు మద్దతు పలుకుతూ తప్పక ఓటేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాల కిషన్ రావు, ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల సాదవ రెడ్డి, పి ఏ సి ఎస్ చెర్మెన్ విజయభాస్కర్ రెడ్డి, బేతిగల్, కనపర్తి, నర్సింగపూర్, వల్బాపూర్ గ్రామాల అధ్యక్షులు నాయకులు కొత్తిరాల శ్రీనివాస్ రావు, శశి, సర్పంచ్ మోరె సారయ్య,గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పర్లపల్లి రమేష్, ఎంపీటీసీలు జడేలా రమేష్, వల్బా పూర్ గ్రామా సర్పంచ్ ఎక్కటి రఘుపాల్ రెడ్డి, పీఏస్ సీ అస్ డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు...

**- 30వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆర్జేసి కృష్ణ**




**ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అది అభివృద్ధి కి మలుపు గా మారుతుందని ఆపార్టీ సీనియర్ నాయకులు,అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ పేర్కొన్నారు. పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కాల కమలమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని గడప గడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో జరగని అభివృద్ధి జరిగిందన్నారు.రాష్ట్రం లో మరింత అభివృద్ధి కొనసాగేందుకు మెజారిటీ ఎం.ఎల్. ఎ.ల మద్దతు అవసరమని అన్నారు.దీనికోసం ఖమ్మం ఎం.ఎల్. ఎ.గా పోటీ చేస్తున్న అజయ్ ని గెలిపించి బిఆర్ఎస్ పార్టీ మూడవ సారి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసేలా ప్రజలు అండగా ఉండాలని అభ్యర్థించారు.తద్వారా రాష్ట్రం తో పాటు ఖమ్మం నియోజక వర్గం కూడా మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ముక్కాల రాజేష్, గౌరోజు వసంతబాబు, వడ్డే వినోద్, నిగడాల కొండలరావు, కట్లరవి, నూనె నందు, దారావత్ నరేష్, మిట్టపల్లి మల్లిఖార్జున్, పార్టీ అనుబంధ యువజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్‌లో చేరిక



**పాలకుర్తి నవంబర్ 02 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం మంత్రి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో గురువారం చేరినారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన వారందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు జీడి హరీష్, దేవరుప్పుల మండలం, రామోజీ గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మేడ నర్సయ్య మేడ ఎలేందర్, లకావత్ తండా గ్రామ అజ్మీర భూక్య, అజ్మీర సుమన్, సీతతండా గ్రామ రాజశేఖర్, ప్రకాష్, వెంకన్న, దేవుని గుట్ట తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు ధారావత్ పాత్తి, భీమా, కిషన్, యాదగిరి, బిచ్య, యాదగిరి తదితరులు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నేడు గద్వాల్ జిల్లా పాతపాలెంలో జరిగే ఖోఖో పోటీలకు బిజిఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక

-గద్వాల్ జిల్లా స్థాయి నుంచి మా పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది

-బిజిఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బాల వెంకట్ రెడ్డి

-వ్యాయామ ఉపాధ్యాయుడు సూర్యచంద్ర ను కరస్పాండెంట్ అభినందించారు.



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్02/అక్షరం న్యూస్:** మండల పరిధిలో నేడు గద్వాల్ జిల్లా పాతపాలెం లో జరిగే ఖోఖో పోటీలకు గద్వాల జిల్లా తరపున బి.జి.ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక. గద్వాల్ జిల్లా స్థాయి నుంచి మా పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. బి.జి.ఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బాల వెంకట్ రెడ్డి. జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అండర్ 14 ఖోఖో బాల బాలికల జిల్లా స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్ సెప్టెంబర్ 2వ తేదీన అయిజ మండలం ఉత్తనూర్ జడ్పీహెచ్ఎస్ లో జరిగింది. ఈ సెలక్షన్ కు అయిజ పట్టణంలోని బి.జి.ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థి యం పవన్ కుమార్ గద్వాల్ జిల్లా స్థాయికి ఎంపిక అయ్యాడు. నేడు పాతపాలెం లో జరిగే ఖోఖో పోటీలకు గద్వాల జిల్లా తరపున బి.జి.ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థి పాల్గొనున్నాడు. దీంతో పాఠశాల సమీపంలో విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బాల వెంకట్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. జిల్లా స్థాయిలో నే మా పాఠశాల విద్యార్థులు నేడు జరగబోయే టోర్నమెంట్ కు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులు టోర్నమెంట్లో ఎంపిక కావడంతో పాఠశాల వ్యాయామ ఉపాద్యాయుడు ని కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాద్యాయుడు సూర్యచంద్ర మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన రాయిగుడెం ఉపసర్పంచ్ ఈశ్వరమ్మ..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం: నేలకొండపల్లి మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీ కి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాయిగుడెం గ్రామం ఉప సర్పంచ్ గోగుల ఈశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ సూరపల్లి రామారావు, సొసైటీ డైరెక్టర్ తీగల రమణయ్య, ఓబీసీ సెల్ అధ్యక్షులు బోయిన వేణు, లక్కా రామారావు తదితరులు రాజీనామా చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన ఆర్.జె.సి. కృష్ణ..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం స్థానికంగా నివాసం ఉంటున్న వంట మాస్టార్లు యల్. నరేందర్ మరియు డి. భవానీసింగ్, బి. భాస్కర్ కుమార్తెలకు ఖమ్మం యస్.బి.ఐ.టి., ఆర్.జె.సి. కళాశాలల అధినేత గుండాల కృష్ణ వారి చదువు నిమిత్తం 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసారు. ఇటీవల తన కుమార్తె గుండాల ధాత్రి వివాహనిశ్చితార్థ వేడుకకు హాజరైన అతిరధ మహారదులను వొప్పించేలా మాంసాహార, శాఖాహార వంటలను వండి వారి మెప్పు పొందారు. దీనిలో భాగంగా సదరు మాస్టర్లను కృష్ణ శాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న ఆయన 25 వేల రూపాల ఆర్థిక సహాయాన్ని పిల్లల చదువుల నిమిత్తమై అందచేసారు.

## బీజేపీ గడపగడపకు ప్రచారం

**- బీజేపీ అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి**



**కొడకండ్ల, నవంబర్02(అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి కొడకండ్ల మండల కేంద్రంలోని నర్సింగాపురం,రంగా పురం గ్రామాలలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పాలన, నియంతృత పాలన,అవినీతి పాలన అంతం చేయాలంటే అది బిజెపితోనే సాధ్యమవుతుందని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందినయి అంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ఇచ్చిన నిధులతోనే తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు కాదని కావున ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రామ ప్రజాప్రతినిధులకు పిలుపునివ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఒక బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడు కావున ఈ గ్రామంలో ఉన్న బీసీలంతా ఏకమై బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి మొడపల్లి సోమన్న,మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్,ముంజాల శ్రీనివాస్,సాయి, పనస రాములు,పవన్ రెడ్డి,చిట్టి మల్ల రమేష్,కప్పల నాగయ్య,పాల్, బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయ వాదుల సమస్యల పరిష్కారానికి కృషి





**-రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**
**- రామగుండం నియోజక వర్గ ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 2/అక్షరం న్యూస్:** తెలంగాణ లో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం నియోజక వర్గ ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు అన్నారు.

ఈ మేరకు బుధవారం రాత్రి అశోకనగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బి ఆర్ ఎస్ లీగల్ సెల్ రామగుండం నియోజక వర్గ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.కరోనా ప్రబలిన సమయంలో ఒక్కొక్క.న్యాయవాదికి బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.10000/- అందించింది అని అన్నారు.రామగుండం నియోజక వర్గంలో గతంలో ఉన్న పాత కోర్ట్ భవనాల స్థానం లో 5 కోర్ట్ లకు 5 భవనాలు,న్యాయమూర్తులకు 5నివాస గృహాలు ?26 కోట్ల తో నిర్మాణంలో ఉన్నాయని అన్నారు.గతం లో పెద్దపల్లి లో ఉన్న సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ తో స్థానిక కక్షిదారుల ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని గోదావరిఖనిలో నూతన సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ప్రభుత్వం నామినేట్ చేసే అదనపు పీపీ.ఏజీపీ,అదనపు జీపీ ల నియామకం లో స్థానిక న్యాయవాదులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలన్నారు.ఈ కార్య క్రమాం అనంతరం నూతన బి ఆర్ ఎస్ లీగల్ సెల్ నాయకులు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో పాటు నారదాసు లక్ష్మణ్ రావు ను ఘనం గా శాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమం లో టీబీజీకేఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, బి ఆర్ ఎస్ నాయకులు రాకంవేణు,అచ్చే వేణు,బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు మేడ చక్రపాణి,ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ నాయకులు నడిపల్లి కిషన్ రావు ,గోసిక ప్రకాష్,అరుకల ప్రదీప్ కుమార్ ,కొప్పుల నరేష్ ఇతర సభ్యులు ఉన్నారు.

**ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ..**

బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అద్వర్యం లో ఈ నెల 4 న హైదరాబాద్ లోని జల విహార్ లొ నిర్వహించే తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలని ఉద్దేశించిన వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ,నారదాసు లక్ష్మణ్ రావు ఆవిష్కరించారు.

# రామగుండంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలి





రాజు



**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 2/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.గురువారం ఎన్టీపీసీ లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో మూర్మూర్ మాజీ సర్పంచ్ గోపు కోమురయ్య యాదవ్,యాదాల బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. అధే విధంగా అంతర్గాం కు చెందిన యువకులు నందా సంజీవ్,సాగర్,అనిల్,సాయి,వీర్రాజు నాయకులు కొల సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.మన బతుకులు బీఆర్ఎస్ పార్టీతోనే మారుతాయని తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని బీ.ఆర్.ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు తెలిపి ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు.

# ఇల్లందు బీఆర్ఎస్ సభ చరిత్రలో నిలిచిపోతుంది..

- ఎంపీ రవిచంద్ర
- ప్రజలు స్వచ్ఛంధంగా తరలివచ్చి దిగ్విజయం చేశారు...ఎంపీ రవిచంద్ర
- ఈ సభతో హరిప్రియ 50వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తారన్న నమ్మకం..
- మరింత బలపడింది.. ఎంపీ రవిచంద్ర
- సభ విజయవంతం కావడంలో భాగస్వాములైన వారందరికి పేరుపేరునా ధన్యవాదాలు: ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** ఇల్లందులో బుధవారం జరిగిన బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"దిగ్విజయంగా ముగిసిందని,చరిత్రలో నిలిచిపోతుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.అందరి అంచనాలను మించి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారన్నారని, హరిప్రియ 50వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమన్న నమ్మకం మరింత బలపడిందన్నారు.బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ "ప్రజా ఆశీర్వాద సభ"దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా ఇల్లందులో ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, మహబూబాబాద్ జిల్లా జెడ్పీ ఛైర్ పర్సన్ అంగోతు బిందులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.సభ విజయవంతం కావడంతో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలందరికి ఎంపీ రవిచంద్ర పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ మాయపూరిత మాటలు నమ్మి మోసపోవద్దు..

- ఒక కెసిఆర్ -100 అబద్ధాలు..
- ఎక్స్ కార్పొరేటర్ జంజిరాల రాజేష్




**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ , మాజీ %ణఅతీవవ్శీతీ-ూూ×ణజ% , రైతు ఆత్మహత్యల నివారణ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు జంజిరాల రాజేష్ మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసిన ఘనత ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందని , కానీ విని ఎరగని రీతిలో చరిత్రలో చెప్పుకో దగ్గ విషయమని , రైతు రుణమాఫీ అన్నారు కానీ ఇంతవరకు చేయలేదని , మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చాడు అని , నీళ్లు , నిధులు , నియమకాలు మీద తెచ్చుకున్న తెలంగాణ కుటుంబ పాలనగా మార్చుకుని నిరుద్యోగ యువతతో ఆడుకుంటున్నారని అన్నారు . సీఎం కేసీఆర్ గానీ వారి కుమారుడు కేటీఆర్ గాని , అజయ్ కుమార్ గాని ఉద్యమకారుల పట్ల చిత్తశుద్ధి లేదని చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీ లో ఉన్నంత స్వతంత్రం బిఆర్ఎస్ పార్టీ లో లేదని , రెండు పర్యాయాలు అజయ్ కుమార్ గెలుపు కోసం కృషి కృషి చేశానని గుర్తు చేశారు . అజయ్ కుమార్ ను కలవడానికి పోతే కలవకుండా చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . అంత కష్టపడి పని చేస్తే గుర్తింపు కూడా మాకు ఇవ్వట్లేదని పార్టీ కోసం పనిచేసే వ్యక్తులం గాని పదవులు ఆశించే వ్యక్తులం కాదు . ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా మేము ఏమి ఆశించలేదు . నేను ఒక ఉద్యమకారునే , కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టు చరిత్రకు సాక్ష్యాలు 70 యేండ్లు అయినా చెక్కు చెదరని కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్ట్ లు . బిఆర్ఎస్ ప్రభుత్వం కఠినటువంటి ప్రాజెక్టులు వెంటనే కృంగిపోతున్నాయని అన్నారు . కాంగ్రెస్ పార్టీ అంటేనే మాట నిలబెట్టుకునే పార్టీ అని సోనియాగాంధీ హయాంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 70 వేల ఎనిమిది కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు . అబద్దాలలో నరేంద్ర మోడీ ప్రపంచానికే పెద్ద గురువైతే తెలంగాణకు కెసిఆర్ శిష్యుడు రెండు రెండే ఒక తాళి గుడ్డలు . ఒక కెసిఆర్ -100 అబద్ధాలు డిగ్రీలు , పీజీలు చదివి ఉద్యోగాలు లేక హమాలీలు గా మరియు డ్రైవర్గా మారారు . ఫామ్హౌస్ , ప్రగతి భవనం ముఖ్యమంత్రి ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని , మూడో స్థానంలోకి బిఆర్ఎస్ ప్రభుత్వం పోయిందని ఆరోపించారు . ఖమ్మం లో పదికి పది కాంగ్రెస్ రావడం ఖాయమని పొంగులేటి , తుమ్మల విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కామ అశోక్ పాల్గొన్నారు .

# బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి బిచ్చగాళ్ళ తెలంగాణ చేసిన కెసిఆర్

- పొంగులేటి ప్రధాన అనుచరుడు మేకల మల్లి బాబు యాదవ్..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** బంగారు తెలంగాణ లక్ష్యసాధన దిశగా కులవృత్తులను ప్రోత్సహిస్తున్నానని మాయమాటలు చెప్పి, లక్షల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను దాదాపు 5 లక్షల కోట్ల అప్పుల తెలంగాణ చేసిన కెసిఆర్ ను గద్దె దించాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం కూసుమంచిలో జరిగిన సమావేశా అనంతరం మల్లి బాబు యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసే రోజు మూడు లక్షల కోట్ల మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను కేవలం 10 సంవత్సరాలలో ఐదు లక్షల కోట్ల అప్పుతో బిచ్చగాళ్ల తెలంగాణ ను మార్చిన వ్యక్తి మళ్లీ పథకాల మాటలతో మోసం చేయడానికి సిద్ధమయ్యారని, బిఆర్ఎస్ హయాంలో అధికార పార్టీ నాయకులు భూస్వాములు, బాగుపడ్డారే తప్ప, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను నమ్మకద్రోహం చేయడం జరిగిందని ఘాటుగా విమర్శించారు. 70 సంవత్స రాల కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు కట్టి, బలహీన వర్గాల వారికి విద్య, వైద్య గృహ సౌకర్యం కల్పించి మూడు లక్షల కోట్ల మిగులు బడ్జెట్ను చూపించింది. తెలంగాణ ఇస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, ప్రతి దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తానని మాటలతో తెలంగాణ గద్దెనెక్కి, అప్పులతో తెలంగాణ తల్లిని నడి బజార్లో నిలబెట్టిన కేసీఆర్ ఇంకా మనకు అవసరం లేదని, కాబట్టి ప్రతి ఒక్కరు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బారి వీరభద్రం, చెన్ను వెంకటరమణ, శ్రీశైలం పల్లెబోయిన శ్రీను, బారి సురేష్ యాకూబ్, ఎస్ కె ఫతే మహమ్మద్ దొడ్డ వేణు, చల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీషిర్డీ సాయిబాబా సేవాశ్రమంలో ఎంపీ వద్దిరాజు..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 ( అక్షరంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో నెలకొన్న శ్రీషిర్డీ సాయిబాబా సేవాశ్రమాన్ని సందర్శించారు.ఆశ్రమ ప్రాంగణంలోని సాయి సాంబశివుని ఆధ్యాత్మిక జ్ఞానకేంద్రంలో బాబాను దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.జ్ఞానసాయి మందిరంలోని బాబా విగ్రహాన్ని, స్థూపాన్ని,అక్కడ ఉన్న మందిరాన్ని ఎంపీ రవిచంద్ర సందర్శించారు.ఎంపీ రవిచంద్రతో పాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త వద్దిరాజు నాగరాజు తదితరులు సేవాశ్రమాన్ని సందర్శించారు.

## ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో సభ ఏర్పాట్ల పరిశీలన..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్):** ఎంపీలు రవిచంద్ర,నాగేశ్వరరావులు మంత్రి అజయ్ కుమార్, ఎమ్మెల్సీ మధు, ఎమ్మెల్యే వెంకటవీరయ్యలతో కలిసి ఖమ్మంలో ఈనెల ఐదున జరిగే బీఆర్ఎస్ సభ నిర్వాహణ, ఏర్పాట్లను పరిశీలించారు.ఈనెల ఐదవ తేదీన ఆదివారం ఖమ్మంలోని ఎస్ఎన్ఆర్ %డ%బీజేఎన్ఆర్ కాలేజీ మైదానంలో బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"జరుగనుంది.ఈ దృష్ట్యా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే వెంకటవీరయ్య లతో కలిసి గురువారం ఉదయం సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో నిమగ్నమైన వారికి పలు సూచనలు, సలహాలిచ్చారు.

## రామారావు కి నివాళి..



**ఖమ్మం/ వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు 10 వార్డు లో గుండెపోటు తో కర్నాటి హారోను (రామారావు)(55) మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ యస్ నాయకులు గండగలపాడు వెళ్ళి రామారావు భౌతిక ఖాయం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళి అర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణ,పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,ఏదునురి శ్రీనివాస్ రావు, మాదినేని దుర్గా ప్రసాద్,మరికంటి శివ, దోంతే బోయన గోపి,అదురి ప్రేమ్ కుమార్,
ముల దుర్గా తదితరులు ఉన్నారు.

## దాడి చేసిన కేసులో పలువురికి సాధారణ జైలు శిక్ష,జరిమానా

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-02(అక్షరం న్యూస్):** ప్రభుత్వ కార్యాలయం పై దాడిచేసిన 11 మంది వ్యక్తులకు ఒక్కొక్క రికి ఒక సంవత్సరం జైలు శిక్ష,ఒక్కొక్కరికి రూ.3000 వేల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు సిరిసిల్ల మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పునిచ్చారని కొనరావు పెట్ ఎస్ ఐ ఆంజనేయులు ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్ఐ తెలిన వివరాల ప్రకారం 2017 వ సంవత్సరం లో తేదీ 19 మార్చి లో కొనరావు పెట్ మండలం నిమ్మపల్లి కి చెందిన ఉప్పర కులస్తులు తహశీల్దార్ కార్యాలయం లో ఫర్నిచర్ ధ్వంసం చేశారు అప్పటి తహసిల్దార్ డి నాగరాజు అమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి దర్యాప్తు అధికారి ఎస్ ఐ ఎం మాలకొండ రాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జీ షీట్ దాఖలు చేశారు. సి ఎం స్ ఎస్ ఐ ఎల్.శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మోహన్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా. నేరం రుజువు కావడం తో జైలు శిక్ష తో పాటు జరిమానా విధించారు. ప్రభుత్వ కార్యాలయాలపై దాడి చేసి ప్రభుత్వ అధికారుల అధికార పూర్వక విధులను ఆటంకపరచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు

## గ్రామాలలో పోటా పోటీగా బీఎస్పీ ప్రచారం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 2 అక్షరం న్యూస్:** మండలంలోని ఉషన్న పల్లి గ్రామంలో బిఎస్పి నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు . ప్రతి ఇంటింటికి తిరుగుతూ బిఎస్పి పార్టీలోని హామీలను గ్రామ ప్రజలకు వివరిస్తూ పెద్దపల్లి బీఎస్పీ పార్టీ అభ్యర్థి దాసరి ఉష ఏనుగు గుర్తుకు ఓటు వేసి బిసి అభ్యర్థిని రానున్న ఎన్నికల్లో అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. అనంతరం గ్రామంలోని మహిళలకు యువకులకు బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తేనే చదువుకున్న యువకులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బిసి జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా అగ్రవర్ణాలే గెలుస్తున్నారు తప్ప బీసీ లో ఉన్నవారికి అవకాశం రావడం లేదని వచ్చే ఎన్నికలలో బీసీ అభ్యర్థి దాసరి ఉషకు ఓటు వేసి బిసి నినాదాన్ని పెద్దపల్లిలో తీసుకురావాలని ఇంటింటికి తిరుగుతూ బీఎస్పీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్కే లక్ష్మి, ముస్కే శంకర్ లింగం ,తాళ్లపల్లి స్వరూప ,ఎర్ర అనసూర్య, మంద మౌనిక, గరిగంటి అరుణ, గరిగంటి లక్ష్మి ,నూనెటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లి ఎన్నికల నామినేషన్స్ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-02(అక్షరం న్యూస్)

నేటి నుండి ప్రారంభమగు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ పక్రియ సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు..గురువారం సిరిసిల్ల పట్టణంలోని నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ తో పాటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్,అదనపు ఎస్పీ చంద్రయ్య పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....

నేటి నుండి ప్రారంభమగు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్స్ సందర్భంగా



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్,కేంద్ర బలగాలతో పటిష్ట భద్రత,సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని .నామినేషన్ ల దాఖలుకు అభ్యర్థితో పాటు 5 గురికి ( 1 o4) కు మాత్రమే అనుమతి ఉంటుందని,ఐదుగురు కంటే ఎక్కువ మందికి లోపలికి అనుమతి లేదన్నారు..నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# 13 వార్డులో బీఆర్ఎస్‌లో పలువురు చేరిక..

**- కండువ కప్పి ఆహ్వానించిన బాణోత్ మదన్ లాల్..**

**- మాదినేని రాము ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న మదన్ లాల్**



**ఖమ్మం/ వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మాదినేని రామనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బుధవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు .ఇ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవ కప్పి ఆహ్వానించారు. 13వ వార్డుకు చెందిన మాదినేని రాము 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాక శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరి వచ్చిన తర్వాత బాణోత్ మదన్ లాల్ ని వారి ఇంట్లో జరిగే తేనేటి విందుకు ఆహ్వానించి ఆయన అనుచరులను బీఆర్ఎస్ పార్టీలో చేర్పించారు. ఈ సందర్భంగా వారిని పార్టీలో ఆహ్వానించిన అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ నా గెలుపు కోసం మాదినేని రామనారాయణ ను ఎన్నికల అయ్యేంత వరకు వైరా నియోజకవర్గంలోనే ఉండాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ను గెలిపించుకొని తర్వాతే బయటికి రావాలని మంత్రి కేటీఆర్ చెప్పి పంపించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఆ సంక్షేమ సారధిని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో అగ్రభాగన ఉంటుంది. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్న వాటిని చూసి పలు రాష్ట్రాల ప్రజలు మా రాష్ట్రాల్లో కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఆశీర్వదించి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను పంపించారని నా కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మదన్ లాల్ కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మళ్ళపాటి సీతారాములు ,దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వైరా మార్కెట్ చైర్మన్ పసువులేటి మోహనరావు, కౌన్సిలర్లు వనమా విశ్వేశరరావు, డాక్టర్ కోటయ్య, మాది నేని సునీత ప్రసాద్ ,భూమాత కృష్ణమూర్తి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మద్దెల రవి, మహిళా పట్టణ అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి ,జడ్పీ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహమ్మద్ ,రామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు ,మిట్టపల్లి నాగేశ్వరరావు, శీలం వెంకటరామిరెడ్డి, మోరంపూడి ప్రసాద్, కొత్త వెంకటేశ్వరావు, మాది నేని దుర్గాప్రసాద్ ,వనమా చిన్ని ,వైరా సొసైటీ డైరెక్టర్ దొంతేబోయిన వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మేడూరి రామారావు, చిలకా కోటయ్య, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ ,ఆదూరి ప్రేమ్ కుమార్, గుజ్జర్లపూడి దేవరాజ్, గూగులోత్ శివ. దాసరి శ్రీనివాసరావు. మూల దుర్గాప్రసాద్, మణిదీప్, మాదినేని లక్ష్మీనారాయణ, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ ,మాదినేని నాగరాణి, సిగవరపు నరేష్,మడుపల్లి క్రిష్ణా, నల్లగొండ నాని,అనుమెలు సైదులు, చాట్ల దానయ్య ,వల్లేపు రాము ,నందిగా మనోహర్. మాచర్ల శంకర్, వీరబాబు,గద్వాల రాజేష్,యంద్రతి గోపాలరావు, ఏలేయ్య తదితరులు పాల్గొన్నారు.

# 1000 కోట్లతో రామగుండం ను స్మార్ట్ సిటీగా మారుస్తా..





**- ఆడబిడ్డను బీసీ మహిళను ఆదరించండి గెలిపించండి బిజెపి రామగుండం నియోజకవర్గ అభ్యర్థి కందుల సంధ్యారాణి.**

**- స్మార్ట్ సిటీ చేయకుంటే ఆరు నెలల్లో రాజీనామా బాండ్ పేపర్ రాసిచ్చిన సంధ్య.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 2/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తానని ఆడబిడ్డగా బీసీ మహిళ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని రామగుండం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి నియోజకవర్గ ప్రజలను కోరారు తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంతో 1000 కోట్లు నిధులు సాంక్షన్ చేపించి రామగుండం ను స్మార్ట్ సిటీ గా మారుస్తానని ఆరు నెలల్లో స్మార్ట్ సిటీగా మార్చకుంటే తన పదవికి రాజీనామా చేస్తానని ఆమె బాండ్ పేపర్ పై సంతకం పెట్టి రామగుండం ప్రజలను సాక్షులుగా పెట్టి బాండ్ పేపర్ చూపించింది గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకరినొకరు దూషించుకుంటూ దుష్ప్రచారానికి దిగుతూ ప్రచారాన్ని చేస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తను 3ఏళ్లుగా రాజకీయంలో ఉన్నానని మహిళా రిజర్వేషన్కు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి బిల్లును ప్రవేశపెట్టిందని బీసీ మహిళగా తనకు అవకాశం ఇచ్చిందని ఆదరించి గెలిపించాలని ఆమె ప్రజానీకాన్ని కోరింది విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, బోడకుంట జనార్ధన్,మాతంగి రేణుక,చిలుక భారతి, సులువ లక్ష్మీ నరసయ్య,సారంగపాణి తదితరులు బిజెపి సీనియర్ నాయకులు బిఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బండి రంగయ్య కుటుంబాన్ని పరామర్శించిన..తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు

**ఖమ్మం/ వైరా వంబర్ 2 (అక్షరంన్యూస్):**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన బండి రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు విజయ్, ఖమ్మం నగర నాయకులు గుడిపూడి నాగేశ్వరరావు, తదితరులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 02 అక్షరం న్యూస్:** రామగిరి మండలంలోని నవాబ్ పెట్ 8వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా.. మహిళలకు ప్రతి నెల ఇరవై అయిదు వందల రూపాయలు, అయిదు వందలకే గ్యాస్ సిలిండర్, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం లభిస్తోందని, ఈ పథకాన్ని మహిళలు మెచ్చుకుంటున్నారని అన్నారు. రైతుభరోసా కింద ప్రతిఏటా రూ. 15000లు, రూ.12000లు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు, వరి పంటకు రూ 500 బోనస్గృహాజ్యోతి ప్రతి ఇంటికి 200యూనిట్లు ఉచిత విద్యుత్, -ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి ఐదులక్షల అందించనున్నామన్నారు.. కావున కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు...ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయిందాల కొమురయ్య , ఉపాధ్యక్షులు ఇమ్మడిశెట్టి సారయ్య , క్లస్టర్ కన్వీనర్ మద్దెల భూమయ్య యాదవ్ , బొంతల ఓదెలు , ఓలాపు బాపు , శేగర్ల కుమార్ , మల్లూరి మల్లారెడ్డి, వార్డ్ నెంబర్ శేగర్ల తిరుపతి , రామినేని రవి , సీనియర్ నాయకులు అయిందల గట్టయ్య, మేదరి బాలయ్య , మేదర్ రాజలింగం, బుద్ధార్తి అశోక్ , తూర్పాటి ఐలయ్య, తూర్పాటి రాజు , తూర్పాటి భరత్, తూర్పాటి రమేష్ , తూర్పాటి సారయ్య , చల్ల కట్టయ్య, చల్ల ఐలయ్య , చల్ల సారయ్య , చల్ల కొమురయ్య , పత్తి దామోదర్, చల్ల రాజకుమార్ చల్ల కుమారస్వామి, ఊర నాగేష్ , పస్తం తిరుపతి,చల్ల రాజు చల్ల సాయి , ఊర వంశీ తీగల రాయమల్లు , మాచర్ల వెంకటేష్ , పత్తి సంపత్ , నీర్ల అబి , ఐలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మామిళ్ళ రంగా మృతికి నున్నా నాగేశ్వరరావు నివాళులు ..



**ఖమ్మం/ వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్):** సిపిఐ(ఎం) సానుభూతిపరులు మామిళ్ళ రంగా (హొటల్ రంగా) అక్టోబర్ 21వ తేదీన ఆనారోగ్యంతో మరణించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పాత సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయంలోని ఒక గదిలో మామిళ్ళ రంగా చిన్న టి స్టాల్ పెట్టుకుని జీవనం సాగిస్తూ హొటల్ రంగా గా పేరు తెచ్చుకున్నారు. రంగా భార్య సుగుణమ్మ సిపిఐ (ఎం) పార్టీకి వీర అబిమాని. రంగా కుటుంబ సభ్యులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. గురువారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపుడి వెంకటేశ్వరరావు భవనం నందు అమరజీవి మామిళ్ళ రంగా దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భుక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్ళపల్లి కృష్ణ మామిళ్ళ రంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు సిపిఐ(ఎం) వైరా, కొణిజర్ల మండలం కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు బొంతు సమత, భుక్యా విజయ బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, అన్నారపు వెంకటేశ్వరరావు, తోట కృష్ణవేణి, తాల్లూరి నాగేశ్వరరావు, ఓర్పు సీతారాములు, బొట్ల సైదులు, రంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు నివాళులు అర్పించారు.

# పేదలను ఆదరించేది బి.ఆర్ఎస్ మాత్రమే...





**- వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్**

**ఖమ్మం/ వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్):** నిరుపేద వర్గాలను ఆదరించేది బి.అర్.ఎస్ పార్టీ ప్రభుత్వమేన ని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బిఆర్ఎస్ లో పార్టీ లోకి కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాల వారిని ఆ వార్డ్ ప్రముఖ నాయకులు మాదినేని రామ్ నారాయణ మాదినే లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో వారికి పార్టీ కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మదన్ లాల్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పేదల ప్రభుత్వమని పేదలను ఆదరించేది బి ఆర్ ఎస్ అని ఈసారి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు బీమా తరహాలోనే నిరుపేదలందరికీ కేసీఆర్ ప్రభుత్వం ఐదు లక్షల బీమా ప్రతి కుటుంబానికి అమలు చేస్తామని అన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి మహిళకు 3000 రూపాయల గౌరవ బృతి తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం 400 రూపాయలకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పథకాలు పోయి అవినీతి రాజ్యమేలుతుందని గత కాంగ్రెస్ పాలన తెలియజేస్తుందన్నారు. పార్టీలోని ప్రతి కార్యకర్తకు ఎలాంటి ఆపద లేకుండా చేస్తానన్నారు 30తారీకున జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓట్లు వెసి గెలిపించాలని అభ్యర్థించారు తొలుత మహిళలు తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్ ముళ్ళపాటి సీతారాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహనరావు, జిల్లా పార్టీ నాయకులు కొత్తా వెంకటేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, షేక్ లాల్ అహ్మద్, కౌన్సిలర్లు డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీతా ప్రసాద్, వనమా మల్లికార్జునరావు, నందిగామ మనోహర్, డాక్టర్ పెరుమాళ కృష్ణమూర్తి, మేదరమెట్ల శ్రీనివాసరావు, చిలక కోటయ్య, పుప్పాల అనంతరామయ్య, బీరెల్లి సత్యం, మాదినేని నాగరాణి, మాదినేని నాగలక్ష్మి, చింతలపుడి వెంకటేశ్వరరావు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, ఏలూరి నరసింహారావు, షేక్ బిబా మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి సత్యం బాబు, కొల్లా రాంబాబు, మిట్టపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## "మన ఓటు మనకే వేసుకుందాం"

-పద్మశాలి ఆత్మగౌరవం కాపాడుకుందాం

- హిందూ సంస్కృతిక సమితి జిల్లా అధ్యక్షులు పత్తిపాక సురేష్





**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ నవంబర్ -2 (అక్షరం న్యూస్):** పద్మశాలిల ఆత్మగౌరవం కాపాడుకుందామని మన ఓటు మనకే వేసుకుని సిరిసిల్లను అభివృద్ధి చేసుకుందామని హిందూ సంస్కృతిక సమితి జిల్లా అధ్యక్షులు పత్తిపాక సురేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లహరి గ్రాండ్ కళ్యాణ మండపంలో హిందూ సాంస్కృతిక సమితి జిల్లా అధ్యక్షుడు పత్తిపాక సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలీల ఆత్మ గౌరవ సభలో చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించారు. జై పద్మశాలి...జై మార్కండేయ అనే నినాదాలతో సభ దద్దరిల్లింది. ఈ సందర్భంగా వీర మోహన్ మాట్లాడుతూ మార్పు నాంది ప్రస్తావన చేస్తూ ఒక యువకుడు ఎమ్మెల్యే పోటీకి రావడం సంతోషంగా ఉందన్నారు. సిరిసిల్లలో ఎన్నడూ కూడా పద్మశాలీలకు నాయకత్వం లేదనీ, స్థానికుడు కాని కేటీఆర్ తమ ఓట్లతో గెలిచి తమపై అధికారం సాగిస్తున్నారన్నారు. సిరిసిల్లలో అత్యధికంగా ఉన్న పద్మశాలిలకు బిఆర్ఎస్ టికెట్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పద్మశాలిలకు రాష్ట్రంలో ఎక్కడ కూడా టికెట్టు ఇవ్వకుండా అన్యాయం చేశారని ఇకపై వారి ఆటలు సాగవన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఐదు ఎండ్లు కలెక్టరేట్ లో పెట్టీ ఎన్నికల ముందు ప్రారంభించారు విమర్శించారు. నేతన్నలకు సిరిసిల్లలో అనేక సమస్యలు ఉన్నాయని, బతుకమ్మ చీరల పేరుతో నేతన్నల బతుకులు కేటీఆర్ ఆగం చేసిందని మండిపడ్డారు. ఈసారి మార్పును కోరుకుంటున్నారనీ, తమ సామాజిక వర్గాన్ని తామే ఎలుకోవాలని ముందుకు వచ్చిన సురేష్ ను సిరిసిల్లలో గెలిపించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ పద్మశాలి వర్గానికి చెందిన వారు పోటీలో ఉన్న వారిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందూ సాంస్కృతిక సమితి జిల్లా అధ్యక్షుడు పత్తిపాక సురేష్ మాట్లాడుతూ ఏడున్నర దశాబ్దాలుగా సిరిసిల్ల ప్రాంతాన్ని ఇతర ప్రాంతాల వారు ఏలుతున్నరని, చుట్టపొన్ని కాదు ఇంటి మనిషిని ఆదరించాలన్నారు. నాయకుడు మనొడైతే చెందాలు అడుక్కునే అవసరం ఉండదన్నారు. కేటీఆర్ కు అవకాశం మనమే ఇచ్చామని, ఇప్పుడు అధికారం మనకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కేటీఆర్ కు సద్ది కూడా మనమే పెట్టి పోషించామని, కానీ ఇప్పుడు సిరిసిల్ల నేలతల్లి బాధపడుతుందన్నారు. స్వరాష్ట్రంలో పారాయోడు పాలిస్తున్నాడని, సిరిసిల్ల నేతన్నల కుటుంబాల్లో చావు కార్యక్రమాలు చేయడానికి కూడా సౌకర్యాలు లేవని, మనోడు నాయకుడు అయితే అన్ని సమస్యలు తీరుతాయన్నారు. తనది వయసు చిన్నదైన అనుభవం పెద్దదను, తమ ఓట్లు తామే వేసుకుంటే గెలుస్తామని, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లకు ఏం చేయకపోతే నేనే రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వ్యవస్థాపకులు వాసల లక్ష్మీనారాయణ, రాష్ట్ర పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు వేదాశ్రీ, కౌన్సిలర్ పద్మ, బిసి సంఘం రాపెల్లి ఆనందం, ఆర్ఎంపి,పి.ఎం.పి అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రాజమల్లు, పద్మశాలి నేతలు రాపల్లి ముకుందం, గుడ్ల విష్ణుతో పాటు పెద్దయెత్తున పద్మశాలిలు పాల్గొన్నారు.